సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
21.4.2024

# రష్యా సైనిక దళంలో భారతీయ యువకులు



## ఛైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

**టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారత్ పర్యటన చివరి క్షణంలో రద్దయ్యింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం మస్క్ ఏప్రిల్ 22న భారత్‌కు రావాల్సి ఉంది. కానీ, రెండు రోజుల ముందే వాయిదా పడింది. అయితే, మస్క్ భారత్ పర్యటన అర్ధాంతరంగా వాయిదా పడటానికి కారణం తెలియరాలేదు. మీరేమంటారు సర్..**

**–వై దినేష్ కుమార్, కాకినాడ**

అవును మీరన్నది నిజమే దినేష్ గారూ 'భారత్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగే సమావేశం కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను' అంటూ మస్క్ ఏప్రిల్ 10 ఎక్స్‌లో చేసిన పోస్ట్ తో టెస్లా పెట్టుబడుల గురించి ప్రకటన చేసే అవకాశం ఉందని భావించారు. దాదాపు 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతారని, టెస్లా కార్ల ప్లాంట్ భారత్‌లో ఏర్పాటుచేస్తారనే ప్రచారం జరిగింది. .'భారతదేశంలోకి పెట్టుబడులు రావాలని నేను కోరుకుంటున్నాను, ఎందుకంటే దేశంలో ఎవరు పెట్టుబడి పెట్టారనేది ముఖ్యం కాదు.. కానీ, ఉద్యోగులు మన స్వంత ప్రజలే ఉ ండాలి.. ఉత్పత్తిలో మన నేల సారాంశం ఉండాలి.. తద్వారా దేశంలోని మన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి'. అని మస్క్ పర్యటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించడం గమనార్హం . వాస్తవానికి భారత ప్రభుత్వం కొత్త ఎలక్ట్రిక్ వాహనాల పాలసీని ప్రకటించిన కొద్ది వారాల తర్వాత మస్క్ భారత్ పర్యటన ఖరారయ్యింది. కొత్త పాలసీ ప్రకారం దేశంలో కనీసం 500 మిలియన్ డాలర్ల పెట్టుబడితో తయారీ యూనిట్లను నెలకొల్పే సంస్థలకు దిగుమతి సుంకంపై రాయితీలు ఇస్తారు. ప్రపంచస్థాయి వ్యాపారవేత్తలను ఆకర్షించే లక్ష్యంతో ఈ విధానం రూపొందించారు.ప్రభుత్వం ఆమోదం తెలిపిన తేదీ నుంచి 35 వేల డాలర్లు, లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసే కంపెనీలకు 15 శాతం కస్టమ్స్ పన్నుతో పరిమిత సంఖ్యలో కార్లను దిగుమతి చేసుకోడానికి కొత్త విధానం అనుమతిస్తుంది. ప్రస్తుతం, 40 వేల డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగి పూర్తిగా నిర్మించిన యూనిట్లుగా దిగుమతి చేసుకున్న కార్లకు ఇంజిన్ పరిమాణం, ధర, బీమా, సరుకు రవాణా ఆధారంగా 70 శాతం నుంచి 100 శాతం వరకు కస్టమ్స్ సుంకాన్ని విధిస్తున్నారు.కాగా, ఎలాన్ మస్క్ భారత్ పర్యటన నేపథ్యంలో టెస్లాకు చెందిన కీలక అధికారుల బృందం పలు రాష్ట్రాల్లో పర్యటించి... పెట్టుబడులకు అనువైన ప్రదేశాల గురించి శోధిస్తున్నాయి. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలు టెస్లా ప్లాంట్‌కి అనుకూలంగా ఉన్నాయని చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే, తెలంగాణ ప్రభుత్వం కూడా టెస్లాతో చర్చలు జరిపినట్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో మస్క్ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

**చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైబర్ యుద్ధాలను దీటుగా ఎదుర్కొనేందుకు ఇనఫర్మేషన్ సపోర్ట్ ఫోర్స్ (ఐఎస్ఎఫ్) పేరుతో ఓ కొత్త విభాగాన్ని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ శుక్రవారం ప్రారంభించారు. ఆధునిక యుద్ధ విధానాల్లో ఇది వ్యూహాత్మకంగానే కాకుండా కీలక స్తంభంగా నిలవనుందన్నది వాస్తవం. మీరేమంటారు.**

**–ఎలకల రాజీవ్ కుమార్, హైదరాబాద్**

అవును నిజమే.. రాజీవ్ గారూ.. . చైనా సైన్యం అత్యున్నత కమాండ్ అయిన సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎంసీ) చీఫ్‌గా చైనా... అధికార కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) అధినేతగా జిన్‌పింగే వ్యవహరిస్తున్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద సైన్యమైన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి శక్తివంతంగా సైన్యాన్ని తయారుచేసుకోవాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని సీపీసీ, సీఎంసీలు తీసుకున్నాయి . రాజకీయ,సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు 2015లో ఏర్పాటు చేసిన స్ట్రాటజిక్ సపోర్ట్ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్)కు ఆధునిక రూపమే ఐఎస్ఎఫ్ అని పరిశీలకులు భావిస్తున్నారు. పీఎల్ఏ స్పేస్ ఫోర్స్, సైబర్‌స్పేస్ ఫోర్స్ నాయకత్వం, నిర్మాణాలు తదనుగుణంగా పునర్వ్యవస్థీకరించినట్టు సీఎంసీ తెలిపింది. తాజా ప్రకటనతో స్ట్రాటజిక్ సపోర్ట్ ఫోర్స్‌లో కీలకమైనవిగా చెప్పుకునే స్పేస్ ఫోర్స్, సైబర్‌స్పేస్ ఫోర్స్ ఉనికిని చైనా మొదటిసారిగా ధ్రువీకరించినట్టు అధికారిక మీడియా జున్హ్వా నివేదించింది.'ఇది జాతీయ రక్షణ, సాయుధ బలగాల ఆధునీకరణకు, ఆధునిక యుగంలో సైన్యం తన మిషన్లు, విధులను నెరవేర్చడానికి లోతైన, విస్తృత ప్రాముఖ్యత కలిగి ఉంది.. "ఇన్ఫర్మేషన్ సపోర్ట్ ఫోర్స్ అనేది పీఎల్ఏ సరికొత్త వ్యూహాత్మక విభాగం.. నెట్‌వర్క్ సమాచార వ్యవస్థ సమగ్ర అభివృద్ధి, వినియోగానికి కీలక స్తంభం' అని ఆయన చెప్పారు. పీఎల్ఏ ఆధునిక యుద్ధంలో పోరాడి గెలిచే సామర్థ్యాన్ని ప్రోత్సహించడంలో ఇది ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.. గొప్ప బాధ్యతను కలిగి ఉంటుంది'

(గ్రౌండ్ ఫోర్స్, నేవీ, ఎయిర్ ఫోర్స్, రాకెట్ ఫోర్స్‌లో ఉప శాఖలు స్పేస్ ఫోర్స్, సైబర్ స్పేస్ ఫోర్స్, ఇన్ఫర్మేషన్ సపోర్ట్ ఫోర్స్, జాయింట్ లాజిస్టిక్ సపోర్ట్ ఫోర్స్ ఉంది

## లెజెండ్

# అలుపెరుగని పోరాట యోధుడు గౌతు లచ్చన్న

భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది.



గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929–30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది.1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉ ద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉ ంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళు తుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు.

ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా– లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు.1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు.

1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు.

1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశారు.

## నవ కవిత్వం

### నీ ఇల్లు..!



నీ ఇల్లు..!
పునాదుల నుండి ప్రసవించబడ్డ బిడ్డ
మది గదులను చెక్కుకున్న వాస్తు
శిల్పం
కలలుగన్న నీ సంతోషాల
సమాహారం..!

నీ ఇల్లు..!
మమతల దాహాన్ని తీర్చే చెలిమె
ఆకలికి అన్నం పెట్టిన బువ్వకుండ
సేదతీరే నీ అలసటకు ఆలవాలం..!

నీ ఇల్లు..!
భావాలను స్పృషించిన కిటికీ
నిండా పరుచుకున్న కాంతిపుంజం
అద్దంపట్టే నీ లోచూపు
ప్రతిబింబం..!

నీ ఇల్లు..!
సహచరుల ఐక్య సాంగత్య బావుటా
విభిన్న సుఖ-దుఃఖాల ఆలంబన
ఆలాపించిన నీ హృదయ
సంగీతం..!

నీ ఇల్లు..!
పచ్చపచ్చగా పరచుకున్న పొదరిల్లు
ఆరుగాలం శ్రమించిన చెమట
పంట
కుటుంబ జీవన సంస్కృతికి
ఆధారం..!!

**డా. వాసాల వరప్రసాద్,**
**9490189847,**

## లేఖలు




**ముఖచిత్ర కథనం బాగుంది**

మానవుడే మహనీయుడు అంటూ బాబా సాహేబ్ అంబేద్కర్ జన్మదినోత్సవం పురస్కరించుకుని మంచి వ్యాసం ప్రచురించారు. ధన్యవాదాలుప్రత్యేక కథనం ప్రచురించిన మీకు ధన్యవాదాలు. మాకు ఇంతవరకు తెలియని ఎన్నో అంశాలను ప్రస్తావిస్తూ వివరణాత్మకంగా రచించిన సీనియర్ జర్నలిస్టు వివి రావుగారికి ధన్యవాదాలు. ప్రత్యేక వ్యాసం ప్రచురించిన సంపాదక వర్గానికి, సూర్య యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని వ్యాసాలు ప్రచురిం చాలని కోరుకుంటున్నాం. ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవాదాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకులకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## కంచే చేను మేస్తే



నేను అలా ఇలా అని చెపితే
తనే వారి నాయకుడనుకున్నారు!
తర్వాత తెలిసింది తాను భక్షకుడని
గొర్రెల గుంపుకు తోడేలని!

కాపలా అని చేనుకు కంచేస్తే
చెడుబుద్ధితో చేనును మేసినట్లు!
పిల్లల చేతిలోని పాల సీసాను
లాక్కొని పాలు తాగే రకం!

నూనెలో వేలుపెట్టి చూపించి
నీళ్ళు అమ్ముకునే రకం!
విమర్శకులు పోయేలా పొగపెట్టి
అడిగేవారు లేకుండా చూసే కుబుద్ధి!

అడిగేవారు అలిగి బయటకు పోతే
ప్రక్కన ఉండి ప్రక్షాళన చేసేదెవరు?
చుట్టూ భజన చేసే ఓ గుంపు
వారికి ఆ కంపే ఎంతో ఇంపు!

అమాయకపు ముఖాలు వేసుకొని
అవసరరీత్యా ప్రేమలు చూపిస్తారు
అన్నిటికీ సరైన సమాధానం
కాలమే చెబుతుంది సకాలంలో!

ఓ రోజు వస్తుంది కొత్త తరం
ఆ రోజు మార్పు అనేది నిజం!!


**జగ్గయ్య.జి**
**9849525802**

ఫన్ చ్











నారు

# సూర్య బుడత






## ఒక్కొక్కదానికి ఖర్చు ఎంత?

రామయ్య రూ 4,25,320 ఇల్లు కట్టాడు. ఇంటి స్థలం ఖరీదు ఆ ఇంటి కైనా మొత్తం ఖర్చులో 43% సమానం. కరెంటు కి ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 18%, నల్లాలకు ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 9% మిగిలిన 30% ఇంటి కట్టుబడి కి ఖర్చు. అయితే స్థలం ఖరీదు, కరెంటుకి, నల్లాలకి, మరియు ఇంటి కట్టుబడి కి ఖర్చు ఎంత?

జవాబు: స్థలం ఖరీదు రూ. 182887.60, కరెంటు కి రూ. 76557.60, నల్లాలకు రూ. 38278.80, ఇంటి కట్టుబడికి రూ. 127596.00

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044

## దారిని చూపండి



## అమాయకత్వం

భద్రపురం గ్రామంలో ఆనందాచారి అనే గురువు, భాస్కరం అనే శిష్యుడు ఉండేవారు. భాస్కరం చాలా అమాయకుడు. ఏ పని చెప్పినా సులువుగా అర్థం చేసుకోలేకపోయేవాడు. అయినా గురువుగారు శిష్యుడు అనాథ కావడంతో తన వద్దనే అట్టిపెట్టుకున్నాడు.


ఆనందాచారి కొత్త ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేశాడు. తర్వాత ఒక బండి తెచ్చి, బండిలో సామాన్లు పెట్టి శిష్యుడిని పిలిచి 'నాయనా! బండిలో సామాను తీసుకుని మనం కొత్త ఇంటికి వెళదాం! నేను బండి ముందు వెళుతుంటాను. నువ్వు బండి వెనుక నడుస్తూ కింద పడిపోయినవి తీసి బండిలో వేస్తూ ఉండు' అని చెప్పాడు 'అలాగే గురువుగారూ!' అన్నాడు భాస్కరం.

బండి బయల్దేరింది. ఆనందాచారి బండి ముందు వెళుతున్నాడు. భాస్కరం బండి వెనుక నడుస్తున్నాడు. బండి కొత్త ఇంటికి చేరుకుంది. సామాను దింపుదామని ఆనందాచారి వెనక్కు వచ్చి చూస్తే బండిలో సామాను నిండా పేడ ముద్దలు వేసి వున్నాయి. శిష్యుడిని పిలిచి 'ఇదేమిట్రా భాస్కరం! బండిలో సామాను మీద పేడ వేశావు?' అని అడగ్గా భాస్కరం అమాయకంగా 'గురువుగారూ! మీరే కదా కింద పడిపోయినవి తీసి బండ్లో వేయమన్నారు. దారి పొడవునా బండికి కట్టినఎద్దు పేడ కింద పడిపోతున్నదండీ, అందుకే తీసి బండిలో వేశానండీ' అని బదులిచ్చాడు.

శిష్యుడి అమాయకత్వానికి జాలిపడాలో, సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను అంతా కడిగి శుభ్రం చేసే ప్రయత్నంలో పడ్డాడు ఆనందాచారి.

కథలోని నీతి: పెద్దలు చెప్పిన విషయంలో అర్థానిన చక్కగా గ్రహించి పనిచేయాలే తప్ప తెలివి తక్కువ పనులు చేయరాదు.

## తేడాలు గుర్తించండి



## రంగులు వేయండి



# కొబ్బరి నీళ్ళతో వెయిట్ లాస్..



కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అనారోగ్యం బారిన పడిన వారికి కొబ్బరినీళ్లు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. కొబ్బరి నీళ్లు మన శరీరంలో వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి. శరీరం డీహైడ్రేట్ కాకుండా కాపాడుతాయి. కొబ్బరినీళ్ళతో చర్మం బిగుతుగా కాంతివంతంగా మారుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే పోషకాలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. కొబ్బరి నీళ్ళలో బోలెడు పోషకాలు కొబ్బరి నీళ్లలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, సోడియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా ఉంటాయి. అంతేకాదు కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి-2, విటమిన్ బి 3 కూడా ఉంటాయి. పుష్కలంగా పోషకాలు ఉన్నటువంటి కొబ్బరి నీళ్లను తాగితే మంచిది. కొబ్బరి నీళ్లు ప్రతిరోజు తాగడం వల్ల బరువు తగ్గవచ్చు.

**కొబ్బరి నీళ్ళతో బరువు తగ్గొచ్చు**

కొబ్బరి నీళ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. మన శరీరంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా చూసే తక్కువ క్యాలరీల పానీయాలలో కొబ్బరినీరు చాలా ముఖ్యమైనది. కాబట్టి ఇది బరువు తగ్గడానికి చాలా బాగా పనిచేస్తుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల, అందులో సహజ ఎలక్ట్రోలైట్ లు ఉండడం కారణంగా శరీరంలోని ద్రవాల సమతుల్యతను ఇవి కాపాడతాయి. కొబ్బరి నీళ్ళతో ఆకలి తగ్గుతుంది కొబ్బరినీళ్లు ఆకలిని తగ్గిస్తాయి. కొబ్బరి నీళ్లు తాగిన వారికి కడుపు చాలాసేపు నిండుగా అనిపిస్తుంది. కనుక వారు ఎక్కువ ఆహారాన్ని తీసుకోలేరు. కొబ్బరి నీళ్లు జీవక్రియను పెంచడానికి బాగా దోహదం చేస్తాయి. మన శరీరంలో ఉన్న టాక్సిన్ లను బయటకు పంపడానికి కొబ్బరినీరు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు, మూత్రపిండాలలో రాళ్లు ఉన్నవారు కొబ్బరి నీరు తాగితే ప్రయోజనం ఉంటుంది. కొబ్బరి నీళ్ళతో పాటు ఈ పని చేస్తేనే వెయిట్ లాస్ ఏది పడితే అది అతిగా తినేవారు కొబ్బరినీళ్లు తాగినట్లయితే వారికి ఆకలి వెయ్యదు. ఫలితంగా బరువు అదుపులో ఉంటుంది. కొబ్బరి నీళ్లలో ఉండే అనేక పోషక విలువలు, తక్కువ క్యాలరీలు కారణంగా బరువు తగ్గడానికి కొబ్బరి నీరు ఎంతగానో దోహదం చేస్తుంది. కొబ్బరి నీరు మన శరీరానికి కావలసిన పోషకాలను ఇవ్వడంతోపాటు, బరువు తగ్గేందుకు దోహదం చేస్తుందని, పూర్తిగా కొబ్బరి నీటి పైన ఆధారపడితే ఫలితం ఉండదు. కొబ్బరి నీరు తాగడంతో పాటు శరీరానికి కావలసిన వ్యాయామాన్ని కూడా తప్పనిసరిగా చేయాలి.

# అరటితొక్కల గొప్పదనం



చాలామంది అరటి పండులో మాత్రమే పోషకాలు ఉంటాయి అనుకుంటారు. అరటిపండు తిని అరటి తొక్కలను బయట పారేస్తూ ఉంటారు. అయితే అరటి తొక్కలో కూడా పోషకాలు ఉంటాయి. అరటి తొక్కలకు ఉన్న గొప్పతనం తెలిస్తే పొరపాటున కూడా అరటి తొక్కలను పారెయ్యరు. అసలు అరటి తొక్కలో ఉండే పోషకాలు ఏమిటి? ఈ తొక్కతో కలిగే ప్రయోజనాలు ఏమిటి ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

**అరటితొక్కలో బోలెడు పోషకాలు**

అరటిపండు లోనే కాదు అరటి తొక్క లోను మన చర్మానికి, మన శరీరానికి, మన జుట్టుకు బోలెడు మేలు చేసే పోషకాలు ఉన్నాయి. అరటి తొక్కలో కెరోటినాయిడ్లు , పాలీఫెనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ శరీరం నుంచి టాక్సిన్స్ ను బయటకు పంపించడంలో కీలక భూమిక పోషిస్తాయి. అరటిపండు తొక్కలో పొటాషియం మాంగనీస్ మెగ్నీషియం ఉంటాయి

**.పళ్ళు, చర్మం మెరుపుకు అరటి తొక్క**

అరటిపండు తొక్కతో పళ్లు రుద్దుకుంటే పళ్ళ మీద ఉండే పసుపు మరకలు పోతాయి. పళ్ళు ప్రకాశవంతంగా తెల్లగా మారుతాయి. అరటిపండ్ల తొక్కలో మన చర్మానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. అరటిపండు తొక్కతో ముఖం పైన మసాజ్ చేసినట్లయితే, ముఖం నిగారింపు ఉన్న సొంతం చేసుకుంటుంది. కళ్ళ కింద వాపు, నల్లటి మచ్చలు, వృద్ధాప్య సంకేతాలు ఇటువంటి వాటిని అరటిపండు తొక్క ఈజీగా పోగొడుతుంది.

**జుట్టుకు మేలు చేసే అరటితొక్కలు**

అరటిపండు తొక్కలో ఉండే హిస్టమిన్, విటమిన్ సి, విటమిన్ ఇ, లెక్టిన్, జింక్ మోటిమలు, చర్మం దురద నుంచి కాపాడుతాయి. అరటి తొక్కలు చర్మం డ్రై కాకుండా తేమగా ఉండేలా చేస్తాయి. అరటి తొక్కలను తేనే నిమ్మరసంలో మిక్స్ చేసి, అప్లై చేసుకుని పదినిమిషాల తర్వాత కడిగేస్తే ముఖం నిగారింపు ను సొంతం చేసుకుంటుంది. అరటి తొక్కలను జుట్టుకు రుద్దుకుంటే జుట్టుకు కావలసిన పోషకాలు అందుతాయి.

**అరటి తొక్కలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు**

ఇవి మాత్రమే కాదు అరటి పండు తో పాటు తొక్కలను కూడా తింటే డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధులతో పోరాడే శక్తి మనకు లభిస్తుంది. అరటిపండు తొక్కలో పీచుపదార్థాలు ఎక్కువగా ఉండటం వల్ల, అరటిపండు తొక్కలు తింటే మలబద్ధకం సమస్యలను ఇది తొలగిస్తుంది. మన శరీరంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, కంటి ఆరోగ్యం మెరుగుపరచడానికి, రోగ నిరోధక శక్తిని పెంచడానికి, ఎముకలను బలంగా ఉంచడానికి, ఇలా ఒకటేమిటి అనేక విధాలుగా అరటి తొక్కలు ఉపయోగపడతాయి.

# పరగడుపున జీలకర్ర నీళ్ళు తాగితే



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఉదయం లేవగానే పరగడుపున ఒక చిన్న పనిని చేయాలి. ఆ పని చేయడం ద్వారా అనేక రోగాలకు చెక్ పెట్టడమే కాకుండా, శరీరంలో కొలెస్ట్రాల్ ను కూడా తగ్గించడానికి వీలవుతుంది. మరి అసలు ఆ పని ఏమిటి? ఏం చేస్తే మనం ఆరోగ్యంగా ఉంటాం అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. ఉదయాన్నే పరగడుపున జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి బయట పడతాం. ఇది మంచి ఆరోగ్య ఔషధమని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు.

మన శరీరంలో అత్యంత మురికిగా ఉండే భాగమిదే.. ఈ శరీరభాగాలలోనూ శుభ్రత అవసరం ప్రతిరోజు ఉదయాన్నే జీలకర్ర నీటిని తాగడం వల్ల అజీర్ణం, మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ తదితర సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ని నియంత్రించడంలో కూడా జీలకర్ర నీరు గణనీయమైన పాత్రను పోషిస్తుంది. జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు సమస్య నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రక్తపోటును మరియు కొలెస్ట్రాల్ ను నియంత్రించే జీలకర్ర నీరు గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తాయని చెబుతున్నారు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు జీలకర్ర నీరు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుందని, ఉదయాన్నే జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల ఇది ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరుస్తుందని, రక్తంలో చక్కెరను తగ్గిస్తుందని చెప్తారు. వ్యాధి నిరోధక శక్తి బలహీనంగా ఉన్న వారి వ్యాధి నిరోధక శక్తిని బలోపేతం చేయడానికి జీలకర్ర నీరు దోహదం చేస్తుంది. అధిక బరువుతో బాధపడుతున్న వారి బరువు తగ్గడానికి కూడా జీలకర్ర నీరు ఉపయోగపడుతుంది. మరి ఇన్ని ప్రయోజనాలు ఉన్న జీలకర్ర నీటిని ప్రతిరోజు ఉదయం తీసుకుంటే మంచి ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

# రష్యా సైనిక దళంలో భారతీయ యువకులు



**రష్యాలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుండి లక్షలకు లక్షలు దోచుకొని... దొడ్డిదారిన ఆదేశానికి పంపించిన భారతీయ యువకులు ఒక్కొక్కరుగా గాయాల బారినపడి... తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని స్వదేశానికి తిరిగి వస్తున్నారు. ఏజెంట్ల చేతిలో మోసపోయి, రష్యా దళాల తరపున ఉక్రెయిన్ తో యుద్ధంలో తెలిసీ.. తెలియని పనులు చేసి... ఏక్షణంలో ప్రాణాలు పోతాయో తెలియన తీవ్ర ఆదోంళనతో కాలం గడిపిన ఆ యువకులు ఇప్పుడు కేరళ వాసులు కావడం గమనార్హం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైదరాబాద్ యువకులు ఇద్దరు రష్యా-ఉక్రెయిన్ మధ్య జరిగిన యుద్ధంలో అనధికారికంగా పాల్గొని ప్రాణాలు కోల్పోయిన ఘనటతో ఆ కుటుంబాలు ఇప్పటికీ తేరుకోలేదు. ఏజెంట్లు మోసం చేశారన్న విషయం ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో భారత్ నిఘా వర్గాలు విచారణను ముమ్మరం చేశాయి. దీంతో తీగలాగితే డొంకంతా కదిలిందన్న చందాన... ఒక్కొక్కరి వివరాలు ఇప్పుడు వెలుగు చూస్తున్నాయి. వీరే కాకుండా ఇంకెంత మంది రష్యా సైనిక బృందంలో అనధికారికంగా పని చేస్తున్నారో అని నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి.**



కేరళకు చెందిన డేవిడ్ ముత్తప్పన్ గత ఏడాది అక్టోబర్ నెలలో ఫేస్‌బుక్‌లో ఒక ప్రకటన చూశాడు. అది రష్యాలో సెక్యూరిటీ గార్డులు కావాలంటూ చేసిన ఉద్యోగ ప్రకటన. జీతం నెలకు భారత కరెన్సీలో సుమారు 2 లక్షల రూపాయలుగా ప్రకటించడంతో పాఠశాల చదువును మధ్యలోనే ఆపేసిన ముత్తప్పన్ వెంటనే దానికి దరఖాస్తు చేసుకున్నారు. కొన్నివారాల తరువాత 23 ఏళ్ళ ముత్తప్పన్ రష్యా అధీనంలో ఉన్న తూర్పు య-ంక్రెయిన్ నగరంలో యుద్ధ రంగంలో కనిపించారు. అక్కడి నుండి ప్రాణాలతో బయటపడ్డ ముత్తప్పన్ "అక్కడంతా విధ్వంసం, చావులే" అని తన అనుభవాలను పంచుకున్నాడు. డేవిడ్ ముత్తప్పన్. రష్యాలో ఉద్యోగాల పేరుతో ఏజెంట్ల చేతిలో మోసోయి, రష్యా, యుక్రెయన్ యుద్ధంలో రష్యా దళాల తరపున పనిచేస్తున్న అనేకమంది భారతీయులలో డేవిడ్‌తోపాటు మరొక వ్యక్తి కూడా ఉన్నారు. గత వారమే వీరిద్దరూ తమ సొంత రాష్ట్రం కేరళ కు తిరిగి వచ్చారు. ఇంకా చాలామంది భారతీయ యువకులు కూడా స్వదేశానికి చేరుకునే తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని వారు చెబుతున్నారు. అయితే భారత్‌లోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది యువకులు పెద్దసంఖ్యలోనే రష్యాలోనే చిక్కుకుపోయారని నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. వీరిలో ఎక్కువ మంది నిరుపేద కుటుంబాలకు చెందినవారు కావడం గమనార్హం. వీరందరికీ రష్యాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, రష్యన్ సైన్యంలో సహాయకులుగా నియమిస్తామని స్థానిక ఏజెంట్లు ప్రలోభాలకు గురిచేశారు.

రష్యా వెళ్లి లక్షల రూపాయలు సంపాదించుకోవచ్చని అత్యాశకు పోయి ప్రాణాలు పోగొట్టుకున్నడో యువకుడు. రష్యా తరపున ఉక్రెయిన్‌తో యుద్ధంలో పాల్గొన్న గుజరాత్‌కు చెందిన హేమిల్ అశ్విన్ భాయ్(23) డ్రోన్ దాడిలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు.

(మిగతా 8వ పేజీలో)

( 7వ పేజీ తరువాయి)

ఈ మేరకు దుబయి కేంద్రంగా ఇలాంటి నియామకాలకు సహకరించిన ఏజెంట్ ఫైజల్ ఖాన్ ఈ విషయాన్ని వెల్లడిం చారు. ఇలా రష్యా సైన్యంతో కలిసి యుద్ధంలో పాల్గొనేం దుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువకులే కాకుండా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్ నుంచి 16 మంది రష్యాకు బయల్దేరి వెళ్లారు. అక్కడ యుక్రెయిన్‌తో వీరు యుద్ధం చేస్తున్నారు. ఏజెంట్లు చెప్పిన మాటలు నమ్మి వెళ్లి య-ుక్రెయిన్‌తో రష్యా చేస్తున్న యుద్ధంలో ఫ్రంట్‌లైన్ సైనికులుగా పోరాడుతున్నామని వీరిలో కొందరు చెబుతున్నారు. హెల్పర్ ఉద్యోగం పేరుతో పిలిచి ఆర్మీలో రిక్రూట్ చేసుకున్నారని పలువురు నెత్తీనోరూ కొట్టుకుం టున్నారు. ఏజెంట్ల చేతిలో మోసపోయి, రష్యన్ దళాల తరఫున పోరాడుతున్న అనేక మంది భారతీయులలో ముత్తప్పన్ ఒకరు.

ఇప్పటిదాకా కనీసం ఇద్దరు భారతీయులు ఈయుద్ధంలో చనిపోయారని సమాచారం. ప్రలోభాలకు గురై, రష్యా తరఫున యుద్ధంలో పాల్గొంటున్న భారతీయ పౌరులను వెనక్కి తెప్పించేం దుకు రష్యన్ అధికార వర్గంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్టు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ చెబుతోంది. "ఈ విషయం భారత్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని" కిందటివారం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. దీనిపై వ్యాఖ్యానించాల్సిందిగా అంత ర్జా తీయ మీడియా సంస్థ బీబీసీ మన దేశంలోని రష్యన్ ఎంబసీకి ఈమెయిల్ పంపింది. కేరళలోని మత్స్యకార గ్రామమైన పొజియూర్ ముత్తప్పన్ సొంత ఊరు. తన సొంత గ్రామానికి చేరుకున్నందుకు ఆయన ప్రశాంతంగా పైకి కనిపిస్తున్నా... కానీ యుద్ధంలో తాను చూసిన దృశ్యాలను మరిచిపోలేకపోతున్నానని చెప్పాడు. "అక్కడ మనుషుల శరీరాలు నేల మీద ముక్కలుగా చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఆ దృశ్యాలను చూసి మనస్తాపానికి గురయ్యాను. వెంటనే వాంతులు చేసుకుని స్పృహ తప్పి పడిపోయాను. మమ్మల్ని కమాండ్ చేస్తున్న రష్యన్ అధికారులు వెంటనే నన్ను శిబిరానికి తీసుకువెళ్ళాల్సిందిగా ఆదేశించారు. శిబిరానికి వచ్చాకా కూడా కోలుకోవడానికి నాకు కొన్ని గంటలు పట్టింది" అని ముత్తప్పన్ యుద్ధంలోని సంఘటనలను గుర్తు చేసుకున్నారు. 'క్రిస్మస్ సమయంలో ఓ కుగ్రామంలో యుద్ధంలో పాల్గొన్నప్పుడు నా కాలు విరిగింది. ఆ సమయంలో నా పరిస్థితేంటో నా కుటుంబానికి తెలియదు" అని ముత్తప్పన్ వివరించాడు. ముత్తప్పన్ పాక్షికంగా కోలుకోవడానికి ముందు లుహాన్స్క్, వోల్గోగ్రాడ్, రోస్తోవ్‌లోని వివిధ ఆసుపత్రులలో రెండున్నరల నెలలపాటు చికిత్స తీసుకొని, మార్చి నెలలో ఓ భారతీయ బృందం సహాయంతో ముత్తప్పన్ మాస్కోలోని భారత రాయబార కార్యాలయానికి చేరుకోగలిగారు. అక్కడి భారతీయ అధికారులు ఆయన్ను స్వరాష్ట్రం కేరళలోని స్వగ్రామానికి చేరుకోవడానికి ఏర్పాట్లు చేశారు. దీంతో ఆయన గత వారం ఇంటికి చేరుకున్నాడు. యుద్ధంలో గాయపడిన తరువాత సెబాస్టియన్ ఇండియాకు వచ్చాడు.







## యుద్ధ మేఘాలు కళ్లనుండి చెదిరిపోని సెబాస్టియన్‌ది అదే కథ..!

కేరళలో మత్స్యకార గ్రామమైన అంజుతెంగుకు 61 కిలోమీటర్ల దూరంలో నివసం ఉండే ప్రిన్స్ సెబాస్టియన్ అనుభవం కూడా దాదాపుగా ఇలాంటి కథే.. ఈయన కూడా స్థానిక ఏజెంట్ చేతిలో మోసపోవడం వల్ల రష్యా ఆక్రమిత తూర్పు ఉక్రెయిన్‌లోని 30 మంది రష్యన్ సైన్యంలో ఓ సభ్యుడిగా మారిపోయారు. మూడు వారాల శిక్షణ తరువాత తన చేతికి అనేక ఆయుధాలు, బాంబులు ఇచ్చి యుద్ధంలో ముందు వరుసలో నిలిపారని, వీటి బరువు వల్ల తాను యుద్ధంలో వేగంగా కదలలేకపోయానని సెబాస్టియన్ గుర్తు చేసుకున్నారు. ముందు వరుసలో నిలిచిన పదిహేను నిమిషాలకే జరిగిన కాల్పుల్లో ఓ బుల్లెట్ ఎడమచెవిని తాకుతూ పోయింది. వెంటనే నేను కింద పడిపోయాను. కానీ నేను పడింది ఓ రష్యన్ సైనికుడి శవంపైనా అని తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని సెబాస్టియన్ వివరించాడు. "నేను దిగ్భ్రమ చెందాను. అక్కడి నుంచి కదల్లేకపోయాను. ఓ గంట తరువాత చీకటి పడింది. ఇంతలో అక్కడ మరో బాంబు పేలడంతో నా ఎడమ కాలు తీవ్రంగా దెబ్బతింది" అని సెబాస్టియన్ చెప్పారు. ఆ రాత్రంతా రక్తమోడుతున్న గాయంతో సెబాస్టియన్ బాధపడుతూనే ఉన్నాడు. తెల్లవారిన తరువాత అక్కడి నుంచి ఆస్పత్రికి చేరుకున్నారు. ఇలా అనేక ఆస్పత్రులలో రెండు వారాలపాటు చికిత్స తీసుకున్నాడు. ఆ తరువాత నెలరోజులు విశ్రాంతి తీసుకునేందుకు సెలవు దొరికింది. ఆ సమయంలోనే ఆయనకు ఓ మతబోధకుడు సహాయం చేశారు. ఆయన సహకారంతో సెబాస్టియన్ ఇండియన్ ఎంబసీ చేరుకోవడంతో, ఎంబసీ అధికారులు సెబాస్టియన్‌ను స్వదేశానికి పంపేందుకు ఓ తాత్కాలిక పాస్‌పోర్టు ఏర్పాటుచేశారు. తనతో పాటు మరో ఇద్దరు మత్స్యకార స్నేహితులు కూడా రష్యాలో గల్లంతయ్యారని, వారి ఆచూకీ గురించిన సమాచారమేదీ కొన్నివారాలుగా తాను గానీ, ఆయన కుటుంబసభ్యులుగానీ వినలేదని చెప్పాడు. ఏజెంట్ల చేతిలో మోసపోయిన నలుగురి కుటుంబాల నుంచి ఫిర్యాదులు అందాయని కేరళ అధికారులు చెప్పారు. వీరిలో సెబాస్టియన్, ముత్తప్పన్‌తోపాటు మరో రెండు కుటుంబాలు కూడా ఉన్నాయి.

( మిగతా 9పేజీ )



(8వ పేజీ తరువాయి)



తాను, కొంతమంది స్నేహితులు కలిసి యూరప్‌లో ఏమైనా ఉద్యోగాలు దొరుకుతాయా అని ఓ స్థానిక ఏజెంట్ (ప్రస్తుతం ఈ ఏజెంట్ పరారీలో ఉన్నాడు.)ను సంప్రదించామని సెబాస్టియన్ చెప్పారు. రష్యాలో బంగారంలాంటి అవకాశాలు ఉన్నాయని, అక్కడ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తే నెలకు 2 లక్షల రూపాయల జీతం వస్తుందని ఏజెంట్ చెప్పడంతో, వెంటనే వారు ఒప్పేసుకున్నారు. తమతో పాటు రష్యా సైన్యంలో అనధికారికంగా చేరిన తన స్నేహితుల కోసం వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని సెబాస్టియన్ కన్నీళ్ల పర్యంతమయ్యాడు.

## ఏజెంట్‌కు ఒకొక్కరం 7లక్షలు చెల్లించాం : సెబాస్టియన్

రష్యలో ఉద్యోగం పొందడానికి వీసా కోసం సెబాస్టియన్ ఆయన స్నేహితులు ఒకొక్కరు ఏడు లక్షల రూపాయలు ఏజెంటుకు చెల్లించారు. భారత్ నుండి బయల్దేరి జనవరి 4న వారు మాస్కోకు చేరుకున్నారు. అక్కడ మళయాళం మాట్లాడే అలెక్స్ అనే ఓ భారతీయ ఏజెంట్ వారికి స్వాగతం పలికారు. ఆ రోజు రాత్రి వారంతా ఓ ఫ్లాట్‌లో ఉన్నారు. తరువాత రోజు ఉదయం ఆ ఏజెంట్ వీరిని మాస్కోకు 336 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోస్త్రోమా అనే నగరంలోని మిలటరీ అధికారి వద్దకు తీసుకువెళ్లారు. అక్కడ వీరు రష్యన్ భాషలో ఉన్న ఓ ఒప్పంద పత్రంపై సంతకం చేశారు. ఆ కాంట్రాక్ట్ పత్రంలో ఉన్న భాషను తాము చదవలేకపోయామని సెబాస్టియన్ చెప్పారు. శ్రీలంకకు చెందిన ముగ్గురు వ్యక్తులు కూడా వీరితోపాటు కలవడంతో మొత్తం ఆరుగురు అయ్యారు. తరువాత ఈ ఆరుగురుని ఉక్రెయిన్ సరిహద్దులోని రోస్తోవ్ ప్రాంతంలోని మిలటరీ క్యాంప్‌కు తరలించారు. అధికారులు వీరి పాస్‌పోర్ట్, మొబైల్ ఫోన్లు తీసేసుకున్నారు. జనవరి 10న వీరికి శిక్షణ మొదలైంది. యాంటి టాంక్ గ్రేనేడ్స్ ఎలా ఉపయోగించాలి, గాయపడితే ఏం చేయాలనే విషయాలను వారు నేర్చుకున్నారు. తరువాత వీరిని అలబినో పాలీగాన్ అనే మరో శిబిరానికి తీసుకువెళ్ళి అక్కడ



పదిరోజులపాటు రాత్రి పగలు శిక్షణ ఇచ్చారు. "అక్కడ అన్నిరకాల ఆయుధాలు మాకోసం ఎదురుచూస్తున్నాయి. నేను ఆ ఆయుధాలను బొమ్మల్లా అనుకుని సంబరపడటం మొదలుపెట్టాను" అని సెబాస్టియన్ చెప్పారు. కానీ యుద్ధం ఎంత క్రూరంగా ఉంటుందనే నిజం యుద్ధరంగంలో దెబ్బలు తిన్నప్పుడు సెబాస్టియన్‌కు అర్థమైంది.

ఇప్పుడు సెబాస్టియన్ తిరిగి తన చేపలు పట్టే వృత్తిని కొనసాగించాలనినిర్ణయించుకున్నాడు. "నేను అప్పు తీసుకున్న మొత్తాన్ని ఇప్పుడు తిరిగి చెల్లించాలి. నా జీవితాన్ని మళ్లీ కొత్తగా మొదలు పెట్టాలి" అని చెప్పాడు. పొజియూర్‌లోని ముత్తప్పన్ కూడా ఇలాగే కొత్తజీవితాన్ని ప్రారంభించాలని ఆశిస్తున్నాడు. "నేను రష్యాకు వెళ్ళకముందు ఓ అమ్మాయితో నిశ్చితార్థమైంది. నేను డబ్బుతో తిరిగొస్తానని, కొత్త ఇల్లు కట్టిస్తానని ఆ అమ్మాయికి చెప్పాను" అని ముత్తప్పన్ గుర్తు చేసుకున్నారు. ఇప్పడీ జంట మరో రెండేళ్ళపాటు వేచి చూద్దామని నిర్ణయించుకున్నారు. తన జీవితాన్ని కొత్తగా మొదలుపెట్టేందుకు ముత్తప్పన్ ప్రయత్నిస్తున్నారు. యుద్ధంలో ఉన్నప్పుడు తాను ఎవరిని చంపలేదనే విషయమే తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని చెప్పాడు. "ఒకసారి మాకు 200 మీటర్ల దూరంలో ఉక్రెనియన్లు ఉన్నప్పుడు వారిపై కాల్పులు జరపమని మాకు చెప్పారు. కానీ నేను ఆ పని చేయలేదు. నేను ఎవరినీ చంపలేను" అని తెలిపారు ముత్తప్పన్ చెప్పుకొచ్చారు.

కేరళ రాష్ట్రం నుండి రష్యా వెళ్లిన ముత్తప్పన్, సెబాస్టియన్ ఇద్దరే తిరిగి స్వరాష్ట్రానికి తిరిగి చేరుకున్నారు. వీరితో పాటు ఉద్యోగం పేరుతో ఏజెంట్ల చేతిలో మోసపోయిన మరో ఇద్దరు ఆచూకీ మాత్రం ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. వారిద్దరు అసలు ప్రాణాలతో ఉన్నారా..? లేదా..? అనే విషయాన్ని తలుచుకుంటేనే ఆ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. తిరిగి వచ్చినా ఇద్దర్నీ చూస్తుంటే... తమ పిల్లలకు కూడా ప్రాణాలతో తిరిగి ఇంటికి వస్తారనే ఆశతో కాలం వెళ్లదీస్తున్నామని ఆ కుటుంబ సభ్యులు చెప్పడం వింటుంటే.. గుండె బరువెక్కడం మానదు. ఇప్పటికైనా నిరుద్యోగులు ఏజెంట్ల మాటలు నమ్మకుండా... నేరుగా ఇతర దేశాల్లోని కంపెనీలతో ఒప్పందాలు చేసుకునే వీలున్న సయమంలోనే ఆచితూచి అడుగు ముందుకు వేయడం ఎంతో శ్రేయస్కరం. మిగగిలిన ఇద్దరు యువకులు కూడా ప్రాణాలతోనే ఉన్నారని... త్వరలోనే వారు కూడా భారత్‌కు తిరిగి వస్తారని మనం కూడా వాళ్ల కుటుంబ సభ్యులతో కలిసి ఆకాంక్షిద్దాం...!

**– వి.వి.వెంకటేశ్వరరావు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు.**
**6300866637.**





## సినిమా రివ్యూ




'కేరింత'తో తెలుగు చిత్రసీమకు 'దిల్' రాజు పరిచయం చేసిన హీరోల్లో పార్వతీశం ఒకరు. ఆ సినిమాలో ఆయన శ్రీకాకుళం యాస, నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. 'కేరింత' తర్వాత వైవిధ్యమైన, విలక్షణ కథలు ఎంపిక చేసుకుని సినిమాలు చేశారు. కానీ, ఆ స్థాయి విజయం రావడం లేదు. ఇవాళ 'మార్కెట్ మహాలక్ష్మి' సినిమా తో ఆయన ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఇందులో ప్రణీకాన్వికా నటించారు. మార్కెట్‌లో కాయగూరలు అమ్మే అమ్మాయితో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే అబ్బాయి ప్రేమలో పడితే? అనేది సినిమా కాన్సెప్ట్. వీఎస్ ముఖేష్ దర్శకత్వంలో అఖిలేష్ కలారు ప్రొడ్యూస్ చేసిన ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం.

కథ : అబ్బాయితో చేయించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చేస్తే... నెలకు రెండు లక్షల జీవితంతో పాటు పెళ్లి చేసినప్పుడు అమ్మాయి తండ్రి నుంచి కోటి కట్నం వస్తుందని స్నేహితుడు సలహా ఇవ్వడంతో తన కుమారుడి (పార్వతీశం)ని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చేస్తాడు ఓ తండ్రి (కేదార్ శంకర్). తానొక గుమస్తా అయినప్పటికీ... అబ్బాయి చదువుకు ఐదు లక్షల ఖర్చు చేస్తాడు. ఆశించినట్టు అతడు మంచి ఉద్యోగంలో చేరడంతో పెళ్లి సంబంధాలు చూడటం మొదలు పెడతాడు.

పెళ్లి సంబంధాలు ఎన్ని చూసినా, ఎందరు అమ్మాయిలను కలిసినా... ఒక్కరు కూడా నచ్చరు. తల్లితో పాటు ఒక రోజు కాయగూరల మార్కెట్‌కు వెళ్లినప్పుడు మహాలక్ష్మి (ప్రణీకాన్వికా)ను చూసి ప్రేమలో పడతాడు హీరో. తొలిచూపులో ఆ అమ్మాయిని చూసి ప్రేమలో పడటానికి కారణం ఏమిటి? ఛీ కొట్టినా, చెంప దెబ్బలు కొట్టినా ఆ అమ్మాయి వెనుక ఎందుకు పడ్డాడు? అతడిపై ఆ అమ్మాయికి ప్రేమ కలిగిందా? లేదా? ఈలోపు ఇంట్లో తల్లిదండ్రులు, ఆఫీసులో స్నేహితులు ఏమన్నారు? చివరకు ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

విశ్లేషణ : పరిచయం లేనోడి వెనుక కట్నాలు పట్టుకుని పరిగెత్తడం ఎందుకు? ప్రేమించిన వాడితో జీవితాన్ని పంచుకొండి, కనీసం పాతికేళ్ళు (వైవాహిక జీవితంలో) సుఖంగా ఉంటారని సందేశం ఇచ్చే సినిమా 'మార్కెట్ మహాలక్ష్మి'. మన జీవితాలు ఏం సంబంధం లేని వ్యక్తితో మొదలై ఏ సంబంధం లేని వ్యక్తితో ముగుస్తాయని, బాధ్యత ఉన్న కొడుకు తల్లిదండ్రుల దగ్గర ఉండాల్సిన అవసరం లేదని చెబుతుందీ సినిమా.


దర్శకుడు వీఎస్ ముఖేష్ చెప్పాలని అనుకున్న పాయింట్ బావుంది. అయితే, ఆ విషయం దగ్గరకు రావడానికి ఆయన చాలా సమయం తీసుకున్నారు. మార్కెట్‌లో కాయగూరలు అమ్ముకునే అమ్మాయిని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమించడం అనే కాన్సెప్ట్ ఇప్పటి వరకు తెలుగు స్క్రీన్ మీద రాలేదు. ఆ పాయింట్ కొత్తగా ఉంది. అయితే, ఆ పాయింట్ చుట్టూ తీసిన సన్నివేశాలు చాలా రొటీన్‌గా ఉన్నాయి. ముఖ్యంగా తాను చూసిన అమ్మాయినే కొడుకు పెళ్లి చేసుకోవాలని తండ్రి పట్టుబట్టడం, తనకు నచ్చిన అమ్మాయి కోసం తండ్రిని కొడుకు ఎదిరించడం వంటివి 'బొమ్మరిల్లు'ను గుర్తు చేస్తాయి. హీరోయిన్, హీరో తండ్రి మధ్య సంభాషణ... ఆ తర్వాత తండ్రి కొడుకుల మధ్య సంభాషణ మీద బొమ్మరిల్లు ప్రభావం ఎక్కువ కనబడుతుంది.

'బొమ్మరిల్లు'ను, 'మార్కెట్ మహాలక్ష్మి'ని వేరు చేసింది పతాక సన్నివేశాల్లో చెప్పిన పాయింట్. పెళ్లి తర్వాత అబ్బాయి ఇంటికి అమ్మాయి ఎందుకు రావాలి? అనేది చక్కగా డిస్కస్ చేశారు. నటుడు హర్షవర్ధన్ చేత ఇండిపెండెంట్ అమ్మాయిలపై సమాజం వ్యక్తం చేసే అభిప్రాయాల గురించి చెప్పించిన విధానం ప్రశంసనీయం. జో ఎన్మావ్ పాటలు, సృజన శశాంక్ నేపథ్య సంగీతం పర్వాలేదు. కెమెరా వర్క్, ప్రొడక్షన్ వేల్యూస్ ఓకే.

'కేరింత' తర్వాత నటుడిగా పార్వతీశానికి 'మార్కెట్ మహాలక్ష్మి' కమ్ బ్యాక్ మూవీ అని చెప్పవచ్చు. ఆ క్యారెక్టర్‌కు అవసరమైన డీసెంట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. మార్కెట్ మహాలక్ష్మిగా ప్రణీకాన్వికా నటన ఓకే. కానీ, కాస్ట్యూమ్స్ విషయంలో కేర్ తీసుకోవాల్సింది. ఎక్కువ సేపు ఆమెను ఒకే తరహా దుస్తుల్లో చూపించారు. ఆ డ్రస్ ఆమెకు అంతగా నప్పలేదు. ముక్కు అవినాష్ కొన్ని సీన్లలో నవ్వించారు. అయితే, అతడిని పూర్తి స్థాయిలో వాడుకోలేదు. క్వార్టర్ కృష్ణ పాత్రలో మెహబూబ్ బాషా కొంత నవ్వించారు. హర్షవర్ధన్ నటించడం వల్ల పతాక సన్నివేశాల్లో చెప్పిన సందేశానికి హుందాతనం వచ్చింది.

'మార్కెట్ మహాలక్ష్మి'లో దర్శకుడు వీఎస్ ముఖేష్ చెప్పిన పాయింట్ మంచిదే. ఈ సినిమా చూసేటప్పుడు లోతుగా చూస్తే... కొందరిలో అయినా ఆలోచన కలిగించేదే. అయితే... కొత్త పాయింట్ చెప్పినప్పుడు అందుకు తగ్గ కొత్త సన్నివేశాలు రాసుకుని ఉంటే ఇంకా బావుండేది. రొటీన్ ఫస్టాఫ్, ఆలోచింపజేసే సెకండాఫ్... ఇదీ 'మార్కెట్ మహాలక్ష్మి'. కామెడీతో పాటు సందేశం ప్రేక్షకులకు నచ్చే అవకాశం ఉంది.

---




చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవికా సతీశన్, హర్ష చెముడు (వైవా హర్ష) ప్రధాన పాత్రల్లో నటించిన క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'పారిజాత పర్వం'. సంతోష్ కంభంపాటి దర్శకత్వం వహించారు. మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మించారు. ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించాయి. మరి, శుక్రవారం (ఏప్రిల్ 19న) థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం.

కథ : ఇంద్ర విడుదలైన రోజుల్లో... హీరో కావాలని భీమవరం నుంచి హైదరాబాద్ వస్తాడు శ్రీను (సునీల్). స్టూడియో గేట్స్ చుట్టూ ఎంత తిరిగినా అవకాశాలు రావు. కృష్ణా నగర్ ఓంకార్ బారుకు అసిస్టెంట్ డైరెక్టర్లు వస్తారని, అక్కడికి వెళ్లి ట్రై చేయమని సెక్యూరిటీ చెప్పడంతో బారులో వెయిటర్‌గా జాయిన్ అవుతాడు. కొరియోగ్రాఫర్ కావాలని వచ్చి అదే బారులో డ్యాన్సర్‌గా చేస్తోంది పారు (శ్రద్ధా దాస్). పారును ఓ సమస్య నుంచి కాపాడబోయి బార్ ఓనర్, సెటిల్మెంట్స్, దందాలు చేసే రౌడీని చంపేస్తాడు శ్రీను. తర్వాత బార్ శ్రీనుగా మారి దందాలు చేయడం మొదలు పెడతాడు.

బార్ శ్రీను కథ రాసుకుని దర్శకుడిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న యువకుడు చైతు (చైతన్య రావు). నిర్మాతలకు కథ నచ్చుతుంది. అయితే, తన స్నేహితుడు (హర్ష చెముడు) హీరో అని చెప్పడంతో వెనకడుగు వేస్తారు. నిర్మాత శెట్టి (శ్రీకాంత్ అయ్యంగార్) అయితే అవమానిస్తాడు. అవకాశాల కోసం తిరిగి తిరిగి విసుగు వచ్చిన చైతు, శెట్టి భార్యను కిడ్నాప్ చేసి వచ్చిన డబ్బుతో సినిమా తీయాలని డిసైడ్ అవుతారు. వాళ్లు కిడ్నాప్ చేయడానికి వచ్చినప్పుడే శ్రీను మనుషులు పారు %d% కో సైతం కిడ్నాప్ చేయాలని వస్తారు. ఎవరు ఎవరిని కిడ్నాప్ చేశారు? ఎవరు ఎవరి దగ్గర ఎంత అమౌంట్ డిమాండ్ చేశారు? బార్ శ్రీను, చైతు ఎలా కలిశారు? చైతు గాళ్ ఫ్రెండ్ (మాళవికా సతీశన్) పాత్ర ఏమిటి? చివరకు ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

విశ్లేషణ: మెజారిటీ క్రైమ్ కామెడీ సినిమాల్లో ఓ డాన్, ఇన్నోసెంట్ మ్యాన్, డబ్బు కోసం తప్పక చేసే క్రైమ్... కామన్ ఫ్యాక్టర్స్. అయితే ఈ జానర్ సినిమాకు అడ్వాంటేజ్ ఏమిటంటే... సిట్యువేషనల్ ఫన్, అందుకు మంచి స్టోరీ సెటప్ సెట్ అయితే చాలు! సినిమా బ్యాక్‌డ్రాప్ తీసుకోవడంతో క్రైమ్ కామెడీకి మాంచి బేస్ సెట్ అయ్యింది. మధ్య మధ్యలో హర్ష చెముడు నవ్వులతో ఫస్టాఫ్ నడిచింది. అసలు కథ (సమస్య) ఇంటర్వెల్ తర్వాత మొదలైంది.

ప్రేక్షకులకు సినిమా ఓ ఆటవిడుపు. అయితే, ఆ సినిమాలు తీసే వాళ్లకు జీవితాల్లో ఎదురయ్యే పరిస్థితులు మాత్రం ఎప్పుడూ నవ్విస్తాయి. అందులోనూ వైవా హర్షను హీరోగా పెట్టి సినిమా తీస్తానని చైతన్య చెప్పడం, నిర్మాతలు ఇచ్చే సమాధానాలు (ఎక్స్‌ప్రెషన్స్) నవ్విస్తాయి. హర్ష తనదైన కామెడీ టైమింగ్, ఎక్స్‌ప్రెషన్స్‌తో చాలా బాగా చేశారు. దాంతో నవ్వులు పండాయి. అయితే, కిడ్నాప్ డ్రామా తెరపైకి వచ్చి ట్విస్టులు రివీల్ అయ్యాక కామెడీ డైల్యూట్ అయ్యింది. దాంతో పాటు కథలో క్యూరియాసిటీ కూడా తగ్గింది. అప్పటి వరకు సినిమా బ్యాక్‌డ్రాప్‌తో కొత్తగా కనిపించిన 'పారిజాత పర్వం', ఒక్కసారిగా రొటీన్ రూటులోకి వచ్చింది.

బార్ శీను కథ రాసుకుని సినిమా తీద్దామని ప్రయత్నాలు చేస్తున్న చైతూకి, ఆ బార్ శీను ప్రేమించిన (అనుకోవచ్చు!) పారు ఎలా ఉంటుందో తెలియకపోవడం కథలో పెద్ద కామెడీ (ట్విస్ట్). అది సినిమాను రెండు మూడు మెట్లు కిందకు దించింది. ఆ డౌట్ వచ్చిన ప్రేక్షకుడికి ఇంటర్వెల్ తర్వాత సినిమా బోరింగ్. దర్శకుడు సంతోష్ కంభంపాటి ఆ చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారో? అది పక్కన పెడితే ఆయనలో మంచి కామెడీ టైమింగ్ ఉంది. సునీల్, హర్షకు కొన్ని సీన్లు బాగా రాశారు. హర్ష - శ్రద్ధా దాస్ సీన్స్ కూడా! కెమెరా, ప్రొడక్షన్ వేల్యూస్ బావున్నాయి. సంగీత దర్శకుడు 'రీ' బాణీల్లో పెప్పీ, మోడ్రన్ స్టైల్ వినిపించింది. నేపథ్య సంగీతం సోసోగా ఉంది.

'పారిజాత పర్వం'లో హర్ష చెముడు కామెడీ మెయిన్ హైలైట్. సునీల్ నుంచి ఫ్యాన్స్ ఆశించే వింటేజ్ కామెడీనీ కొంత చూడొచ్చు. ఇద్దరూ తమ పాత్రల్లో ఇరగదీశారు. చైతన్య రావు హ్యాండ్సమ్ లుక్స్, చక్కటి నటనతో ఆకట్టుకున్నారు. కథలో వెయిటేజ్ ఉన్న రోల్ చేశారు శ్రద్ధా దాస్. బార్ డ్యాన్సర్ సన్నివేశాల్లో, ఆ తర్వాత డాన్ పక్కన లేడీ అయ్యాక... లుక్స్ పరంగా వేరియేషన్ చూపించారు. పెర్ఫార్మన్స్ డీసెంట్‌గా ఉంది. చైతన్య రావు ప్రేమించే అమ్మాయిగా మాళవికా సతీశన్ కనిపించారు. ఆవిడకు, హర్షకు మధ్య మంచి సన్నివేశాలు పడ్డాయి. శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్ పాత్రల పరిధి మేరకు నటించారు. సురేఖా వాణి చాలా రోజుల తర్వాత కీలకమైన పాత్రలో కనిపించారు.

పారిజాత పర్వం... బావుంటుందని అనిపించేలా మొదలై, ఇంటర్వెల్ వచ్చేసరికి బాగానే ఉందనిపించి, చివరకు రొటీన్ పంథాలో ముగిసిన సినిమా. దర్శకుడు సంతోష్ రచనలో కొన్ని నవ్వులు ఉన్నాయి. హర్ష, సునీల్, చైతన్య రావు కామెడీ టైమింగ్ కొన్ని సన్నివేశాల్లో నవ్విస్తుంది. అయితే, రెండు గంటలు నాన్ స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడంలో సక్సెస్ కాలేదు.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య మార్తాండ,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడుప్పుగంటి
పద్మజారాణి



91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com


# 21.4.2024 నుంచి 27.4.2024 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

ఈ రాశి వారికి ఈ వారం కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తారు గౌరవప్రదమైన వ్యక్తిని నమ్మి ఆశభంగము అవకాశాలు. కొత్తగా చేద్దామనుకొని కార్యక్రమాలు వలన ధనం ఖర్చు కలిగే అవకాశం ఉంది నమ్మినవారి చేతిలో ఇబ్బందికి అవకాశం ఉంది. కుటుంబ ఆదాయం పెరుగుతుంది నూతన వస్త్రములు స్త్రీలకు అలంకార వస్తువులు లభించే అవకాశం ఉంది వివాహ వేడుకల్లో పాల్గొంటారు. పూర్వం ఇచ్చిన ధనం తిరిగి రావడం కష్టమవుతుందని తెలుసుకుంటారు పదిమందికి ఉపయోగపడే మీ ఆలోచన సంఘంలో పేరు చేస్తుంది ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు వారము మధ్యలో చాలా ప్రోత్సాహకరంగా ప్రారంభమవుతుంది స్నేహితులతో కలిసి ఒక రాజకీయ నాయకులను కలుసుకుంటారు



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

ఈ రాశి వారికి ఈ వారంఆకస్మిక ధన లాభం కలుగు తుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించండి. అజీర్ణ సమస్యలు బాడీ పెయిన్స్ కీళ్ల నొప్పులు కలిగే అవకాశం ఉంది కుటుంబంలో ఒకరికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అనుకోకుండా దగ్గర బంధువులు సహాయ సహకారాలు అందిస్తారు వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణం చేయవలసి వస్తుంది ఆర్థికపరంగా మీరు నష్టపోయిన ధనంలో కొంత లభిస్తుంది చాలా కాలంగా మీరు పడుతున్న కష్టనష్టములు నుండి కొంత ఊరట లభిస్తుంది. దైవ బలంతో ఎదురవుతున్న వాటిని జయించండి.వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు ఆధ్యాత్మిక రంగంలో ఉన్న ఒక వ్యక్తి మీకు సాయపడతాడు అతని సహకారంతో నూతన ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి గతంలో దూరమైన ఒక మిత్రుడు తిరిగి కలుస్తారు.



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

ఈ రాశి వారు ఈ వారంలో దూర ప్రాంతంలో ఉపాధి కొరకు ప్రయత్నం చేస్తారు ఎలక్ట్రానిక్ వస్తువులు అధిక ఖర్చుతో కొనుగోలు చేస్తారు. ఆరోగ్య విషయంలో వైద్యులు సంప్రదిస్తారు పిల్లల విద్య కొరకు ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి ఉంటుంది వ్యక్తిగత ఆకర్షణ గౌరవం పెరుగుతాయి స్థిరాస్తుల పై ఆదాయం పెరుగుతుంది ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు ఆశ్రమాలు సందర్శిస్తారు. అధికారులను కలుసుకుంటారు భార్య లేదా భర్తకు వృత్తిలో అభివృద్ధి కొరకు ప్రయత్నం చేస్తారు. గతంలో మీ నుండి దూరమైన మిత్రుడు తిరిగి కలుసుకుంటారు. కుటుంబంలో శుభకార్యాలు గురించి చర్చిస్తారు కుటుంబంలో ఒకరు ప్రవర్తన మీకు చికాకు కలిగిస్తుంది



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

ఈవారం ఈ రాశి వారిమీ అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గురువులను కలుసుకుంటారు పుణ్య కార్యక్రమాల కొరకు విద్యార్థుల చదువు కొరకు సహాయం చేస్తారు. నూతన ఉపాధి కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి ఆత్మీయులు ఒకరు మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేసే అవకాశాలు ఉన్నాయి. ముఖ్య వ్యవహారాలు, వివాహ ప్రయత్నాలు ఖర్చులు అవకాశం ఉంది. వివాహ వేడుకల్లో పాల్గొంటారు గృహావసరాలకు అవసరమయ్యే అధునాతన వస్తువులు సమకూర్చుకుంటారు పనివారు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. జీవిత భాగస్వామి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు చెల్లిస్తారు అధికారుల నుంచి ఒత్తిడి ఉంటుంది బంధువులకు ఆర్థిక సహాయం చేస్తారు, రుణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

ఈవారం ఈ రాశి వారికి ఈ వారంఆదాయం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో ఆలోచనల్లో అనుకూలత కలిగే అవకాశం ఉంది. పిల్లల విషయంలో ఆదాయ పరముగా శుభవార్తలు వింటారు కుజగ్రహము యొక్క సంచారం వలన స్థిరాస్తుల పై పెట్టుబడి పెడతారు వ్యక్తిగత పనులు తొందరగా పూర్తి చేస్తారు ప్రారంభంలో విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు ఏర్పడతాయి తండ్రిగారి ద్వారా లేదా ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకారం కలుగుతుంది. దగ్గరలో ఉన్న స్నేహితులను కలుసుకుంటారు. కీర్తి విషయంలో ఇబ్బందులు కలుగకుండ జాగ్రత్త పడాలి. అదనపు ఆదాయం కొరకు ప్రయత్నము చేస్తారు. వ్యాపారంలో మార్పుల కొరకు. పరిచయం లేని వ్యక్తుల కొరకు ధనం ఖర్చుపెడతారు. ఎ



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

ఈ రాశివారు విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు ఏర్పడతాయి మంచి గురువు లభించటం వలన అనుకున్న లక్ష్యం పూర్తి చేస్తారు ధైర్యంతో పనులు ప్రారంభిస్తారు. పరిచయం లేని వ్యక్తుల కొరకు ధనం ఖర్చు చేసే వారి చేతిలో మోసపోయే అవకాశం ఉన్నది. చాలాకాలంగా ఎదురు చూస్తున్న ఆత్మీయులను కలుసుకుంటారు ప్రారంభంలో దాచాలనుకున్నా విషయం బహిర్గతమై ఇబ్బంది కలిగె అవకాశం ఉంది.నూతన ఉపాధి అవకాశాలు కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగులకు పనిలో ఒత్తిడి బాధ్యతలు పెరిగే అవకాశం ఉంది సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. పెద్ద వారి ద్వారా ఆర్థిక సహకారం అందుతుంది



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

ఈ రాశి వారికి మనసులో ఉన్న ఆలోచన నిజమయ్యే సూచనలు ఉన్నాయి. చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఒక వార్త వింటారు దూరప్రాంత ప్రయాణం చేయవలసి ఉంటుంది ప్రయాణంలో కొత్త ఆధ్యాత్మిక పరిచయాలు ఏర్పడతాయి దానివలన మంచి ప్రయోజనం ఏర్పడుతుంది. మీ తెలివి తేటలకు గుర్తింపు గౌరవం కలుగుతుంది ఉద్యోగంలో అభివృద్ధి పై అధికారుల నుండి గుర్తింపు పొందుతారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. వ్యక్తిగత శ్రమ ఎక్కువ ఉంటుంది.ప్రభుత్వ టాక్సులు చెల్లిస్తారు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు పరిచయం లేని వారిని నమ్మి మోసపోతారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు ప్రయత్నాలు ఫలిస్తాయి. కొద్దిపాటి అనారోగ్య సమస్యలు కలిగే అవకాశం



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

ఈ రాశి వారికి విదేశంలో ఉన్నటువంటి మిత్రుల నుండి శుభ సమాచారం అందుకుంటారు కొన్ని సందర్భాల్లో మీరు అనుకున్నవి అన్నీ మీరు అనుకున్న దానికన్నా, ఎక్కువ ఫలితం పొందే అవకాశం ఉంది. మంచి లాభాలతో, చక్కని ఆలోచనా నైపుణ్యములతో ప్రారంభమవుతుంది, చాకచక్యంతో అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేస్తారు. అధికారులతో శత్రుత్వం రాకుండా జాగ్రత్తలు పడాలి. ఆత్మీయులు అనుకున్నవారు మీకు మొఖం చాటు చేసే అవకాశం ఉంది. మీరు చెప్పిన విషయాన్ని మీ మిత్రుడు గాని బంధువులగాని అర్థం చేసుకోలేరు మీయొక్క ఆలోచనలకు, అక్కడ జరిగే పనులకు సంబంధం ఉండకపోవచ్చు అయితే చివరకి మీమాటే నెగ్గుతుందిఅత్యంత ఆత్మీయులు తో ఏదో కారణం వల్ల అపార్థలకి అవకాశం ఉంది. చాలా వరకు ఈ వారం ఆర్థిక పరంగా అనుకూలంగా ఉంటుంది



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

ఈ రాశి వారికి ఈ వారంనిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ముఖ్య విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు చాలా కాలంగా వాయిదా పడుతున్న ఒక ముఖ్యమైన పని ఈ వారం లో పూర్తవుతుంది. ప్రారంభం గ్రహ మార్పు వల్ల సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. వివాహం కాని వారికి కొంతవరకు వివాహ నిశ్చయ అవకాశం ఉంది .రాజకీయ రంగంలో వారికి కొంతమేర కష్టం పైన అనుకూలంగా ఉంటుంది వృత్తిలో మార్పు కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి భార్య భర్తలు గాని ప్రేమికుల గాని విహార యాత్రకు పెడతారు ఆనందంగా గడుపుతారు. గృహంలో వాతావరణం నీకు అసంతృప్తి. అనుకున్న పనులు జరగాలంటే రోజు సూర్య నమస్కారం చెయ్యటం కూడ మంచిదే.



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

ఈ రాశి వారికి ఈ వారంప్రారంభంలో శత్రువులపై విజయం లభిస్తుంది. శత్రువులు మిత్రులు గా మారతారు ఎక్కువగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది ఒక ఆధ్యాత్మిక వేత్తను కలుసుకుంటారు వారి నుండి మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది దీర్ఘకాలికంగా మీకు వేధిస్తున్నా అనారోగ్య సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. వ్యాపార భాగస్తులు మధ్య విభేదాలు వచ్చే అవకాశం ఉంది.మీ సలహా వలన ఇతరులు కి అసంతృప్తి కి అవకాశం ఉంది ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. స్థిరాస్తి కొనుగోలుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి మీ కుటుంబంలో ఒకరికి అనారోగ్యం కలిగే అవకాశం ఉంది అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈ రాశి వారికి ఈ వారం సినిమా టీవీ రంగంలో వారికి అనుకూలంగా ఉంటుంది. ప్రయాణంలో నూతన వ్యక్తుల పరిచయం అవుతారు వారి కొరకు మీరు ధనం ఖర్చు పెడతారు సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. చాలాకాలంగా మీ మనసులో ఉన్న కోరిక నెరవేరుతుంది. వాహనాలు నడిపే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వివాహ విషయం వాయిదాపడిన వివాహ ప్రయత్నాలు తిరిగి పున ప్రారంభిస్తారు. అనుకోకుండా వివాహ విషయమై పెద్దలతో సంప్రదించి ఒక నిర్ణయానికి వస్తారు గృహ వాతావరణం కొంచెం ఘర్షణ. విద్యార్థులు ఉన్నత విద్య కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి నమ్మక ద్రోహం జరిగే అవకాశం ఉంది బంధువులలో ఒకరి ప్రవర్తన మీ మనసుకు బాధ కలిగిస్తుంది. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

ఈ రాశి వారు ఈ వారంలోతోడబుట్టిన వారికి ఆర్థిక సహాయం అందిస్తారు నిరుద్యోగులకు నూతన ఉపాధి కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గత కొంత కాలంగా ఆగిపోయిన వృత్తి లేదా వ్యాపారం తిరిగి ప్రారంభించే ప్రయత్నం చేస్తారు. బంధువర్గం నుండి సహాయ సహకారాలు పొందుతారు. నూతన వస్తువులు సేకరించే ప్రయత్నం చేస్తారు, కుటుంబ విషయాల్లో ఇతరుల జోక్యం అసహనాన్ని కలిగిస్తుంది. ఒక శుభకార్యం లేదా సమావేశం కొరకు దగ్గర బంధువులు ఆహ్వానిస్తారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది సరైన నిర్ణయం తీసుకోలేరు ఏ పని మొదలు పెట్టినా ఆటంకములు ఎదురవుతాయి మధ్యలో ఆగిపోయే అవకాశం ఉంది. పార్ట్నర్స్ తో విరోధం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

అనుక్రీతి వాస్

